తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
17 అక్టోబర్ 2025
పేజీలు : 8

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

### ○ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలోని బస్ డిపో వద్ద గల 144 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మ గౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు. మిగతా 6లో



5

## ఆరు గ్యారంటీల తరహాలోనే..

○ 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు..

○ 18న బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు..

○ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

# హత్య కేసు నిందితుల అరెస్ట్

### ○అనుమానాస్పద మరణం హత్యగా నిర్ధారణ
### ○కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం..




**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కరీంనగర్ 2వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అనుమానాస్పద మరణం కేసు, విస్తృతమైన దర్యాప్తు తర్వాత హత్యగా నిర్ధారించబడింది. ఈ కేసులో కుట్ర పన్నిన ఆరుగురు నిందితులను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. మరణించిన వ్యక్తి కత్తి సురేష్ (36) (ప్రైవేట్ డ్రైవర్) కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ కి చెందిన వ్యక్తి గా పోలీసులు గుర్తించారు. కేసు వివరాలు - క్రైమ్. నెంబర్ 522/2025, అ/సె 61 (2), 103 (1), 238, 49 ఆర్/డబ్ల్యు 3 (5) బిఎన్ ఎస్ పి.ఎస్. కరీంనగర్ 2వ టౌన్ కేసు నమోదు చేశారు. మృతుడి భార్య అయిన ఎ-1 కత్తి మౌనిక (29) మరో ఐదుగురు నిందితులు ఈ హత్యకు కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. 2015లో ప్రేమ వివాహం చేసుకున్న సురేష్, మౌనికలకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుమారు తొమ్మిది నెలల క్రితం, ఎ-1మౌనిక సెక్స్ వర్కర్ వృత్తిలో ప్రవేశించింది. ఈ క్రమంలో, ఆమెకు ఎ-4 దొమ్మాటి అజయ్‌తో మిగతా 6లో

### నక్కల దాడిలో పలువురికి గాయాలు



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 16 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం గ్రామ శివారులో గురువారం పట్టపగలే నక్కలు పలువురిపై దాడి చేసి గాయపరిచాయి. దీంతో గ్రామస్తులు వెంటనే వారిని పెద్ద కొడప్గల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయడం పై అధికారులు దృష్టి సారించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

○ జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ సమస్యలను అక్టోబర్ 24 లోపు పరిష్కరించాలి

○ మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**మంథని, (జనంసాక్షి) :** అభివృద్ధి పనులను పూర్తి చేయడం పై అధికారులు దృష్టి సారించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పాత పాల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ మిగతా 6లో






6

## ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

## జిల్లాలో లోప పోషణ స్థాయిని తగ్గించాలి

### శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనంసాక్షి):** గురువారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మహిళా మరియు శిశు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం మిగతా 6లో

# రేపటి జేఏసి బందుకు మద్దతునిస్తున్నాం


## బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని అమల్లోకి తేవాలి

## ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,సిఏ ఈరవత్రి రాజశేఖర్




**ఆర్మూర్,అక్టోబర్ 16( జనంసాక్షి):**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కు పూర్తి మద్దతునిస్తున్నామని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,సీఏ రాజశేఖర్ అన్నారు.ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు బీసీల జనాభా ప్రాతిపదికన సమాన వాటాను రిజర్వేషన్లలో కేటాయించాలన్నారు.రాజ్యాంగంలో 50 శాతం కంటే అధికంగా రిజర్వేషన్లు ఇవ్వవద్దని చట్టంలో ఎక్కడ లేదని చెప్పారు.42 శాతం రిజర్వేషన్లను కొంతమంది అడ్డుపడుతున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు.బీసీ రిజర్వేషన్లపై చట్టసభల్లో ఎంపీలు ప్రస్తావించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.బిసి వర్గాలు అణచివేతకు గురవుతున్నందున బీసీ అట్రాసిటీ యాక్ట్ చట్టంను అమల్లోకి తేవాలన్నారు.బిసి రిజర్వేషన్లను ఓటు బ్యాంకు పరంగా మాత్రమే చూస్తున్నారని,రాజకీయాల్లోకి అవకాశాలు కల్పించడం లేదన్నారు.గాందేయ మార్గంలో చేపట్టే సంపూర్ణ మద్దతుకు,బీసీల ఐక్యతను చాటాలని కోరారు.ఈ సమావేశంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్,నారాగౌడ్, రాంప్రసాద్, కొండి రామచందర్,కర్తన్ నవీన్,నూకల శేఖర్,ఆర్,నవీన్,ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.

# ఈనెల 18న బంద్‌కు సిపిఐ గుంటి వేణు మద్దతు



**ముస్తాబాద్ అక్టోబర్ 16 (జనం సాక్షి) :**బీసీ జేఏసీ ఈనెల 18న బంద్ పర్ జస్టిస్ సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు గుంటి వేణు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చింది బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలోని ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు రావాల్సిన అవసరం ఉన్నది బీసీ బిల్లును ఆమోదించి రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉన్నది బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు తో జీవోతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థల ఎన్నికల నిలిచిపోయాయి దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపిన కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించిన ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయి బిజెపి కులతత్వ మనువాద పార్టీ అయినందున కుల వ్యవస్థ అసమానతలు ఉండాలని మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని బిజెపి కోరుకుంటున్నాను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు రావలసిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నది బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశ పరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలి రిజర్వేషన్లు 50% పరిమితి పేరుతో ఏళ్ల తరబడి బీసీల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏమాత్రం తగదు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటిపోయిన విషయాన్ని పరిగణంలోకి తీసుకోవాలి గవర్నర్ వద్ద ప్రింటింగ్ లో ఉన్న బిల్లులు నిర్ణీత కాల పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలి రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నము చేయడం లేదు కేంద్రంలో అధికారంలో బిజెపి ఉండడం వల్లనే ఈరోజు రిజర్వేషన్లు అమలు గాని పరిస్థితి ఏర్పడింది బీసీలకు 42% అమలు కావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో బిజెపిని భూస్థాపితం చేయాల్సిన అవసరం ఉన్నది అన్నారు

# విలువిద్య పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**మంథని, (జనం సాక్షి) :** విలు విద్య పోటీల్లో విద్యా ర్థులు తమ ప్రతిభను కనబ రిచారు. ట్రినిటీ మోడల్ స్కూల్ పెద్దపల్లిలో 8వ తరగతి చదువు తున్న శ్రీనిత్య రెండవ స్థానంలో నిలువగా.. ఆరవ తరగతి చదువుతున్న ఎం.మిథాలి 3వ స్థానంలో నిలిచింది. వీరు అండర్ 14 ఆర్చరీలో స్టేట్ మీట్‌కు ఎంపిక కావడం జరిగింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పెద్దపల్లి ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17,అండర్ 19 బాలబాలికల విలువిద్య ఎంపిక పోటీలను గురువారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రాణి రుద్రమదేవి క్రీడా మైదానం సెంటినరీ కాలనీలో నిర్వహించారు. ఇందులో దాదాపుగా పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల నాలుగు జిల్లాల నుండి సుమారు 100 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఇండియన్, రికర్వ్, కాంపౌండ్ వివిధ విభాగాలలో భాగంగా పాల్గొనడం జరిగింది. ఇందులో ఎంపికైనటువంటి క్రీడాకారులను రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా టీం నుండి పాల్గొంటారు. ఎంపిక పోటీలను జిల్లా విలువిద్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వ్యాయమ ఉపాధ్యాయులు సత్యనారాయణ, లింగం శ్రీనివాస్, వెంకటేష్, శిరీష, సింగరేణి క్రీడాకారులు రవి, అఖిల్, సంతోష్, అభిషేక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపిక కాబడిన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలను పాల్గొంటారని కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు.

# సాలూరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బోధన్, అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ గింజను సైతం కొనుగోలు చేయడం జరుగుతుందని అందువల్ల రైతులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరను ప్రతి ఒక్క రైతు పొందాలని చైర్మన్ అల్లె జనార్ధన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు, సిబ్బంది సంజీవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన బాల్ రెడ్డి

**ముస్తాబాద్ అక్టోబర్ 16 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ తుర్కపల్లి గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కర్రోల్ల నరసయ్య తండ్రి కర్రోల మైసయ్య అనారోగ్యం తో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి , ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జోగేల్లీ నాగరాజు ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలుముల రామచంద్ర రెడ్డి , గ్రామ నాయకులు టోనీ, ఏల్లంలు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



**కమ్మర్పల్లి16అక్టోబర్(జనంసాక్షి)**ధాన్యం కోనుగొలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో గురువారం రోజున ఐకెపి,పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మానాల మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తీసుకోవాలని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యం రేటు 2389,బి గ్రేడ్ 2369 ఉందని రైతులు లారీలు సంచుల కొరకు ఆందోళన చెందవద్దని అన్ని అన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, ఎఎంసి డైరెక్టర్ జైడి మధులత, మారెడ్డి,గంగారెడ్డి,పుప్పల నర్సయ్య,సంజీవ్,గణేష్, రాకేష్,మహేందర్, భూమారెడ్డి, గంగారెడ్డి ఐకెపి సీసీలు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఋణ లక్ష్యం పూర్తి కావాలి

## నాగిరెడ్డిపేట్ మండల ఇన్చార్జి ఏపిఎం రామనారాయణ గౌడ్



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 16 జనం సాక్షి...** మండలంలోని మహిళల స్వయం ఉపాధి పొందేందు కు అనువైన ఆదాయ మార్గాలను ఎంపిక చేసి బ్యాంకు లింకేజీ మరియు స్త్రీనిధి రుణాలు ఇప్పించడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని మండల ఇన్చార్జి ఎపిఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు.గురువారం నాగిరెడ్డిపేట మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సంఘ సహాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ...మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి వివిధ రకాల పనుల ద్వారా ఆదాయం అభివృద్ధికి వివోఏలు సహకరించాలని తెలిపారు.అలాగే ఖరీఫ్ సంబంధించిన వరి కొనుగోలు కేంద్రం నిర్వహణ,సంస్థాగత నిర్మాణం బ్యాంకు లింకేజీ,స్త్రీనిధి తదితర అంశాల గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది.మండలంలోని ఆయా గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు త్వరగా ప్రారంభించి త్వరితగతిన గతిన పూర్తి చేసి,రైతులకు సకాలంలో డబ్బులు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ వికాస్ షిండే,ఫీల్డ్ ఆఫీసర్ గౌరవ్,సీసీలు దత్తు, నారాయణ, రమేష్, రషీద్,సుజాత,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ హై స్కూల్ లో 44వ టాలెంట్ షో
## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**ఆర్మూర్, అక్టోబర్ 16(జనం సాక్షి):**కళ నైపుణ్యం వెలుగులోకి రావాలంటే వేదికలు,టాలెంట్ షోలే ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయని అతిథులు డా.సంధ్యా విష్ణవ్,రోహిణి అన్నారు.ఆర్మూర్ పట్టణం లోని విజయ్ హై స్కూల్ లో 44వ టాలెంట్ షో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులకు విజయ్ స్కూల్ యజమానురాలు డాక్టర్ అమృత లత సభ వేదికపై సన్మానం చేశారు.ప్రతి సవత్సరం విజయ్ హై స్కూల్ ఆర్మూర్ లో ఇలాంటి టాలెంట్ షో ప్రోగ్రాం జరపడం ఆనందంగా ఉంద న్నారు. విద్యార్థులకు చదువుతో పాటు,ఆటపాటలు ఎంతో ముఖ్య మని చెప్పారు.విద్యార్థుల నృత్యలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ కవిత దివాకర్,ప్రిన్సిపాల్ జీ.రమాదేవి,కిరణ్ బాల, వసం త, ప్రభ అలాగే పిల్లలతల్లిదండ్రులు పెద్దలుస్కూల్‌యాజమాన్యం పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో పశు వైద్య శిబిరం



**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 16 జనం సాక్షి...**మండలంలోని తాండూర్ కిష్టన్నపేట, అక్కంపల్లి గ్రామాలను గురువారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు గాలికుంటూ నివారణ టీకాలను వేసినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు క్రమం తప్పకుండా టీకాలను వేయించుకొని పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని పశుపోషణ రైతులకు సూచించారు. మొత్తం గ్రామాల్లో 284 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ,సిబ్బంది పాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**గంభీరావుపేట అక్టోబర్ 16 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లోని మల్లారెడ్డిపేట గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత. పోలీసుల వివరాల ప్రకారం గురువారం రోజు ఉదయం6 గంటల సమయంలో మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పాతెం చందు తండ్రి నందం వయస్సు(32) మరియు పాథెం నందం తండ్రి మల్లయ్య వయస్సు( 60 ) మున్నూరు కాపు మల్లారెడ్డిపేట వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన ట్రాక్టర్లో ఇసుక నింపుకొని మల్లారెడ్డిపేట గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా పెట్రోలింగ్ లో పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా, %TS23F%2262, మరియు %TS23G%1964 గల ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తులైన ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ లు అయినా పాతం చందు మరియు నందం లను రిమాండ్ కు తరలించామని గంభీరావుపేట ఎస్సై పి. అనిల్ కుమార్ తెలిపారు.

## టోర్నమెంట్‌లో కేజీవిబి విద్యార్థినుల ప్రతిభ

**ఆర్మూర్,అక్టోబర్ 16(జనంసాక్షి):**ఆర్మూర్ అర్బన్ మండల స్థాయి టోర్నమెంట్ లో ఆర్మూర్ కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.కబడ్డీ జూనియర్ గర్ల్స్ విభాగంలో మొదటి స్థానం,కబడ్డీ సబ్ జూనియర్ గర్ల్స్ విభాగంలో మొదటి స్థానం, సబ్ జూనియర్ గర్ల్స్ కోకో విభాగంలో రెండవ స్థానం, మార్చ్ ఫాస్ట్ లో కన్సోలేషన్ బహుమతులు గెలుపొందారు.ఈ సందర్భంగా గెలుపును కైవసం చేసుకున్న పాఠశాల విద్యార్థులను,పీఈటి బి.వీణ ను కేజీబీవీ ప్రత్యేక అధికారిని వి.గంగామణి .ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు,విద్యార్థినులుపాల్గొన్నారు.





## భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం
## మండల అధ్యక్షులుగా శంకర్

మంథని, (జనంసాక్షి) : భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) మంథని మండలాధ్యక్షులుగా చింతకింది శంకర్ నియమితులయ్యారు. శ్రీ గౌతమి తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయంలో రామ్ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి హాజరై నూతన మండల కమిటీని నియమించారు. మండల అధ్యక్షులు చింతకింది శంకర్, ఉపాధ్యక్షులు కాల్వ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి జక్కుల ధర్మేందర్, సహాయ కార్యదర్శి మాడం సుదర్శన్, కోశాధికారి తాటి శేఖర్, కార్యవర్గ సభ్యులు మెరుగు రమేష్, ప్రయాకరరావు శ్రీనివాస్, పర్వవేన రమేష్, నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం నుండి ఎస్ కే షరీఫ్, ఐటిక్యాల సుధాకర్, శంకర్, తదితర నాయకులు ,కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్‌కు తెలంగాణ
## జన సమితి పూర్తి మద్దతు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)** తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది. సామాజిక తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న మా పార్టీ వారి నిర్ణయాన్ని స్వాగతించి గత ఎన్నికలలో వారికి మద్దతు ప్రకటించాం.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకుని వచ్చిన జి ఒ.9 కు పూర్తిగా తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు ఇస్తున్నాము.ఇప్పటికే హైకోర్ట్ లో నడుస్తున్న కేసులో రిజర్వేషన్లకు మద్దతుగా మా పార్టీ నుండి ఇంప్లీడ్ కావడం జరిగింది.బీసీ సంఘాల జేఏసీ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం తీసుకొఇచ్చిన బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలి. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగాలు, ఎన్నికల్లో 42% కల్పిస్తూ పంపిన బిల్లును రాష్ట్రపతి గారు వెంటనే ఆమోదం తెలపాలి.విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా శాసనసభ చేసిన బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలి కేంద్ర ప్రభుత్వం వెంటనే బిల్లును ఆర్డినెన్స్ ద్వారా షెడ్యూల్ 9 లో చేర్చాలి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి అన్ని పార్టీలను ముఖ్యమంత్రి తీసుకెళ్లాలిరాష్ట్ర పార్టీ కార్యాచరణ భాగంగా18-10-25 న బిసి జాక్ ఇచ్చిన రాష్ట్రబంద్ లో క్రియాశీలకంగా పాల్గొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, తెలంగాణ జన సమితి ఉపాధ్యక్షులు పూల్ సింగ్, రాజు, రవి, మొదలగునవారు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలం కూచిరాజుపల్లి కి చెందిన దూడపాక ప్రణీత కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. ప్రణీత నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## 18,వ తేదీన తలపెట్టిన బంద్ ను సహకరించాలి



**ముస్తాబాద్ అక్టోబర్ 16( జనం సాక్షి):**ముస్తాబాద్ పట్టణంలో బీసీ జేఏసీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18వ తేదీన తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని అందరిని కోరడం జరిగింది. బీసీ బందుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేందు అన్ని పార్టీల వారు సహకరించాలని కోరడం జరిగింది. దయచేసి మండలంలోని అన్ని గ్రామాలలోని వర్తక, వాణిజ్య, వ్యాపారులు, విద్యాసంస్థల వారు, పెట్రోల్ బంకుల వారు ఈ బందుకు సహకరించాలని కోరడం జరిగింది. అలాగే త్వరలో ముస్తాబాద్ మండలంలో అన్ని గ్రామల బిసి కుల సంఘాలను, రాజకీయ పార్టీల నాయకులను, బిసి సంఘాల నాయకులను, పత్రికా మిత్రులను సమన్వయం చేసుకొని మండల స్థాయిలో ఒక పెద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల బీసీ జేఏసీని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.

## పదవీ విరమణ సందర్భంగా సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)**కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా ఆప్తాల్మిక్ అధికారిగా 39 సంవత్సరాలు సేవలు అందించి, పదవీ విరమణ పొందిన సనేబోయిన లింబాద్రి ని గురువారం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరే షన్ ల సంయుక్త ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారిగా ఎంతో మంది పేదలకు కంటికి సంబంధించిన చికిత్సలను సమర్థవం తంగా నిర్వహించడమే కాకుండా, లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో తక్కువ ఫీజుతో పేదవారికి కంటి పరీక్షలు, ఆపరేషన్లను నిర్వహించి ఆదర్శంగా నసబోయిన లింబాద్రి నిలవడం జరిగిందని,భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను పేద ప్రజల కోసం నిర్వహించాలని,వీరి సహకారంతో భవిష్యత్తులో కంటి పరీక్షల శిబిరాలను,ఉచిత ఆపరేషన్లను నిర్వహించడానికి సిద్ధంగా అన్నారు.ఈ కార్యక్రమ ంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## ఐకెపి సెంటర్లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 16 (జనం సాక్షి ):**రా జన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు సముద్రాలింగాపూర్. గజసింగవరం దమ్మ న్నపేట. గంభీరావుపేట నర్మాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధా న్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ. తాసిల్దార్ మారుతి రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులు మ్యాచర్ వచ్చేటట్లు చూసుకొని తాలు పొల్లు లేకుండా చూసుకోవాలని కటింగ్ లేకుండా మద్దతు ధర పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి. తాసిల్దార్ సురేష్. ఏపిఎం దేవరాజ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ కోటలింగం. కాంగ్రెస్ నాయకులు రైతులు హామాలీలు మహిళా సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎంఈఓ

**ముస్తాబాద్ అక్టోబర్ 16 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలను ఉదయం అకస్మాత్తుగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ ల వలన కొంతవరకు విద్య వెనుకబడింది దాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు ఎగ్జామ్ కు విద్యార్థులను సిద్ధంగా చేసుకొని విద్యను వేగవంతంగా విద్యార్థులకు అందించాలని కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి సెల్ఫోన్లు ఎవరు కూడా వాడకూడదు. నా దృష్టికి సెల్ ఫోన్లు వాడినట్టు వస్తే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ ఆంజనేయులు విద్యార్థులు ఉన్నారు

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



**కమ్మర్పల్లి16అక్టోబర్(జనంసాక్షి)**ధాన్యం కోనుగొలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో గురువారం రోజున ఐకెపి,పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మానాల మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తీసుకోవాలని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యం రేటు 2389,బి గ్రేడ్ 2369 ఉందని రైతులు లారీలు సంచుల కొరకు ఆందోళన చెందవద్దని అన్ని అన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, ఎఎంసి డైరెక్టర్ జైడి మధులత, శ్రీనివాస్,రాములు నాయక్, గోపి లింగారెడ్డి,నూకల బుచ్చన్న,మల్లయ్య,రాజేందర్, భూమారెడ్డి,గంగారెడ్డి,పుప్పల నర్సయ్య,సంజీవ్,గణేష్, రాకేష్,మహేందర్,భూమారెడ్డి, గంగారెడ్డి ఐకెపి సీసీలు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానించిన గ్రామ పెద్దలు



**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 16 జనం సాక్షి**...మండలంలోనిమెల్లకుంట తండా గ్రామ రైతు కొర్ర గోవింద్ కుమారుడు కొర్ర కళ్యాణ్ నీట్లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి సిద్దిపేట గవర్నమెంట్ కాలేజీలో సీటు సాధించడంతో నాగిరెడ్డిపేట మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంఅధ్యక్షులు దేవాసోత్ రమేష్ నాయక్,మెల్లకుంట తండా గ్రామ మాజీ సర్పంచ్ కేశ్లి వాసురం,మాజీ ఎంపీటీసీ రామావత్ సమ్మి దేవిసింగ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల తండాలో పుట్టి ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంక్ సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.కళ్యాణ్ విజయం పట్ల తండవాసులు హర్శం వ్యక్తం చేస్తున్నారు.తండాలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యకుడు రామవాత్ వసురం, మాజీ వర్డ్ మెంబర్ అంగోత్ చిన్య,దుప్య,రాజు,దేవుల,గొప్య తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం బీసీలకు ఇవ్వాలి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాములు డిమాండ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)**బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న బీసీ కుల బాంధవులకే కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ కుల బాంధవులు కోరుకుంటున్నారు. అందుకు నిదర్శనంగా బీసీ కామారెడ్డి లో 42% డిక్లరేషన్ రాహుల్ గాంధీ మరియు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామారెడ్డి లో ప్రకటించినారు. దానిని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను బీసీలకు ఇచ్చి న్యాయం చేస్తారని బీసీనాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ నాయకులుమాట్లాడుతూ బిసి కుల బాంధవులకు ఆంగ్లేయుల పాలన నుండి ఇప్పటివరకు బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీలు కులాలు వేరైనా వారి రక్తము ఒకటే కాబట్టి బీసీ కులాల పట్ల అభిమానం చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా కామారెడ్డి జిల్లాకు న్యాయం జరుగుతుందని మేము బీసీ కులాల తరఫునకోరుకుంటున్నాం. కామారెడ్డి జిల్లాకు పిసిసి అధ్యక్షులు మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు మమ్మద్ అలీ షబ్బీర్ చొరవ తీసుకొని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు బీసీలకే పట్టణ స్థానికులకే అవకాశం కల్పించాలని బీసీ కులాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ సర్కార్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని, రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీఎస్) తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళ దీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో ననే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని, ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి ఎదురవుతోందన్నారు. గ్రామస్థాయిలోనిలదొక్కుకోవాలనుకుంటున్న నాయకులకు పంచాయతీ, పరిషత్ ఎన్నికలు కీలకమని భావిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్ల అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం, జీవోలు ఇచ్చేసి, ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తాయని తెలిసి కూడా ఈ వ్యవహారంలో ఇతర పార్టీల మీద బురదచల్లలనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని సవరించుకండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు అసాధ్యమని తెలిసినప్పుడు ఓ జీవో జారీ చేసి కోర్టుల ద్వారా ఓకే చేయించుకోగలమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అనుకుంది? రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రాసెస్ చెల్లుబాటు కాదని న్యాయనిపుణులు చెబుతున్నారని, హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పు లు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తో నే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే , ఇప్పట్లో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.



## బీసీ బంద్ విజయవంతం చేయాలి

### మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు

### బిసి హక్కులు సాధనకై



**గాంధారి అక్టోబర్ 16 జనం సాక్షి**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18 న తలపెట్టిన బీసీ బంద్ ను విజయవంతం చేయాలని గాంధారి మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు..బీసీ లకు 42% రిజర్వేషన్ సాధన కొరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు చేపట్టనున్న బంద్ లో అన్ని బీసీ కుల సంఘాల వారు పెద్ద ఎత్తున పాల్గొని బీసీల హక్కులు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా బంద్ కు మండలంలోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య, విద్యా సముదాయాల వారు అందరూ స్వచ్ఛందంగా సహకరించాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు, పట్టణ బీసీ సంఘం అధ్యక్షుడు తూర్పు సందీప్, ఉపాధ్యక్షులు సామల రాజు, కార్యదర్శులు పత్తి రవి, మోతి లాల్, నవీన్, శివ కుమార్, సత్యం, బీసీ సంఘం సభ్యులు నితిన్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏవో

ముత్తారం అక్టోబర్ 16(జనంసాక్షి) ముత్తారం మండలం ఖమ్మంపల్లి, సీతంపల్లి గ్రామాలలోని పంట పొలాలను గురువారం ఏవో అనూష పరిశీలించారు.పరిశీలించిన పంట పొలాల్లో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులును గుర్తించడం జరిగిందన్నారు.అంతేకాకుండా మొక్క పై భాగం నుండి ఎండిన వరిగడ్డి వంటి మాదిరిగా పంట పొలాల్లో కనిపిస్తూ ఉంటాయని తెలిపారు. ఇటువంటి సమస్యకు ప్లాంటమైసిన్ లేదా స్ట్రెప్టోమిషిన్ పిచికారి చేయాలని అన్నారు.పంట తెగులు ఆశించిన పొలంలో నీటిని తాత్కాలికంగా నిలిపివేయడంతోపాటు ఆ సమయంలో నత్రజని వాంటీ ఎరువులను వేయకూడదని తెలిపారు. వరి పొలం కోతకు వస్తున్న సమయంలో కంకి నల్లి వస్తుందని అటువంటి రోగ నివారణకు స్పైరొమేసిఫిన్ 1మీ లీ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వో శ్రీలేఖ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు



## హున్స సహకార సంఘంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బోధన్, అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :** సాలూర మండలం హున్స ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు మంధర్న రవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, మానిటరింగ్ ఆఫీసర్ అరుణ్ కుమార్, సంఘం సభ్యులు మర్కల్ శివ కుమార్, చిద్రపు అశోక్, డెస్పెట్ సంఘ కార్యదర్శి హన్మంత్ రావు, రైతులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ, రైతు లు తొందరపడి వరి పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ పంటలను అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులను కోరారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కె.జి.బి.వి.ఉప్పుమడుగు విద్యార్థిని



**రాయికల్ అక్టోబర్ 16(జనం సాక్షి ):**రాయికల్ మండలంలోని ఉప్పు మడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకి చెందిన విద్యార్థిని మెస్రం శిరీష మెస్రం రాజు ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా శిరీష ను గౌరవనీయులైన మండల విద్యాధికారి రాఘవులు గారు స్పెషల్ ఆఫీసర్ .శోభా ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ లిసేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

## ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్



పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) : యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. వారి అంకితభావాన్ని గుర్తించి,ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ. 4,500 చొప్పున మొత్తం రూ. 18వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయం. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత. వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా,ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ గౌరవ వేతన కార్యక్రమంలో సహకరించిన గంట రాములు యాదవ్,మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్,గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్,మల్లెత్తుల నాగరాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల తరహాలోనే..

- ✧ 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు..
- ✧ 18న బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు..
- ✧ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** ఆరు గ్యారంటీల తరహాలోనే.. 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతూ తెలంగాణ బీసీ బిడ్డలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం హైదరాబాదు తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ నాడు అధికారం కోసం బీసీ వాదాన్ని ఎత్తుకున్న కాంగ్రెస్, నేడు నమ్మించి మోసం చేసిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై 22నెలలుగా మసిబూసిమారేడు కాయచేసి నిండా ముంచిందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రిజర్వేషన్లు 50శాతం దాటకుండా సుప్రీంకోర్టు పరిమితి ఉందని, కేంద్రం వద్ద బిల్లు క్లియర్ కాదని తెలసి 42శాతం బీసీ బిల్లు పేరుతో రేవంత్ ప్రభుత్వం డ్రామాలాడిందని, రాజ్యాంగ సవరణ లేకుండా అసెంబ్లీ తీర్మానంతో కోటారాదని, విపక్షాలు విద్యావంతులు చెప్పినా వినకుండా ఎన్నికల నోటిఫికేషన్ దాకా తెచ్చి చివరకు కోర్టు ముందు చేతులెత్తేసిందన్నారు. బీసీ సంఘాలు 18వ తేదిన తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించినట్టు ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా పార్టీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బంద్ పాల్గోనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్,మేడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం బీసీలకు ఇవ్వాలి

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాములు డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనం సాక్షి)** బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న బీసీ కుల బాంధవులకే కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ కుల బాంధవులు కోరుకుంటున్నారు. అందుకు నిదర్శనంగా బీసీ కామారెడ్డి లో 42% డిక్లరేషన్ రాహుల్ గాంధీ మరియు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామారెడ్డి లో ప్రకటించినారు. దానిని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను బీసీలకు ఇచ్చి న్యాయం చేస్తారని బీసీనాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ నాయకులుమాట్లాడుతూ బిసి కుల బాంధవులకు ఆంగ్లేయుల పాలన నుండి ఇప్పటివరకు బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీలు కులాలు వేరైనా వారి రక్తము ఒకటే కాబట్టి బీసీ కులాల పట్ల అభిమానం చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా కామారెడ్డి జిల్లాకు న్యాయం జరుగుతుందని మేము బీసీ కులాల తరఫునకోరుకుంటున్నాం. కామారెడ్డి జిల్లాకు పిసిసి అధ్యక్షులు మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు మమ్మద్ అలీ షబ్బీర్ చొరవ తీసుకొని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు బీసీలకే పట్టణ స్థానికులకే అవకాశం కల్పించాలని బీసీ కులాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు..





# సింగరేణి అధికారికి సన్మానం..

గోదావరిఖని, జనంసాక్షి : కొత్తగూడెం కార్పొరేట్‌లో జీఎం (హెచ్ఆర్డీ)గా విధులు నిర్వహిస్తున్న వెంకటరామరెడ్డి ఈనెల చివరన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో జీఎం లలిత్‌కుమార్ అధ్యక్షతన గురువారం వివిధ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి.. జ్ఞాపికను అందజేశారు. ఆయన చేసిన పనులను కొనియాడారు. జిఎం లలిత్‌కుమార్ మాట్లాడుతూ వెంకటరామరెడ్డి సింగరేణిలోనే కీలకమైన (హెచ్ఆర్డీ)లో కార్పొరేట్ లో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని కంపెనీ పట్ల వారు తీసుకున్న నిర్ణయాలు ఆమోదయోగ్య మైనవిగా ఉండేవన్నారు. విధులలో ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. పదవిలో కీలకమైన బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అహర్నిశలు కష్టపడి విధులను నిబద్దతతో చేపట్టారని, వెంకటరామరెడ్డిని ఆదర్శంగా తీసుకొని అందరం కంపెని కోసం కష్టపడి పనిచేసి బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్,ఏరియా ఇంజినీర్ రామ్మోహన్,ఏజంట్ యల్. రమేష్,ఏరియా రక్షణ అధికారి సాయిప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,ఇతర అధికారులు శివనారాయణ, శ్రీలక్ష్మిరాజు, దినిల్‌కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్‌పై అవగాహన..



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనస్థీషియాలజీ విభాగం ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా సహచరులు, ఆసుపత్రి సిబ్బంది రోగుల కోసం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలి..

## - బీఎంఎస్ అధ్యక్షులు సత్తయ్య అధ్యక్షులు డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్‌కు సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) యూనియన్ తరపున మెమోరాండాన్ని అధ్యక్షులు యాదగిరి సత్తయ్య గురువారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పదోన్నతులు కల్పించాలని అన్‌స్కిల్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు సెమిస్కిల్డ్ ఇవ్వాలని, సెమిస్కిల్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, స్కిల్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతీపత్రం అందించిన నాయకులు గుండెబోయిన భూమయ్య, చిగురు లక్ష్మణ్,గొడుగు సమ్మయ్య,గూడెపు వినోద్, సుంకరి సురేష్,సాయిభరత్, భూసారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసు నిందితుల అరెస్ట్

పరిచయం ఏర్పడి అక్రమ సంబంధం కొనసాగించింది. ఎ-4 సూచన మేరకు, భర్త తరచుగా డబ్బు కోసం వేధించడం భరించలేక, మౌనిక అతడిని అంతమొందించాలని నిర్ణయించుకుంది. ఎ-1 తన బంధువు, సహ-సెక్స్ వర్కర్ అయిన ఎ-2 అరిగే శ్రీజతో ఈ విషయాన్ని చర్చించింది. ఎ-2, %ూా%-3 పోతు శివ కృష్ణ (మెడికల్ ఏజెన్సీ యజమాని) సహ-సెక్స్ వర్కర్ అయిన ఎ-5 వేముల రాధ అలియాస్ నల్ల సంధ్యని ఎ-1కి పరిచయం చేసింది. వీరంతా కలిసి సురేష్‌ను చంపడానికి ఒక ప్రణాళికను రూపొందించారు.

**హత్య పద్ధతి**

ఎ-3 శివ కృష్ణ, వయాగ్రా, అధిక బిపి మాత్రలను ఉపయోగించి మృతుడిని చంపే పద్ధతిని సూచించాడు. మొదటి ప్రయత్నంలో, ఎ-5 సంధ్య (ఆమె భర్త %ూా%-6 నల్ల దేవదాస్ ద్వారా) ఇచ్చిన 15 వయాగ్రా మాత్రలను ఎ-1 కూరలో కలిపింది, కానీ సురేష్ వాసన గుర్తించి తినడానికి నిరాకరించడంతో అది విఫలమైంది. రెండవ ప్రయత్నంలో, ఎ-3 సలహా మేరకు, ఎ-5 , ఎ-6 అందించిన బిపి మాత్రలు (టెల్మికిండ్- హెచ్ 80) కొన్ని నిద్ర మాత్రలు (ట్రైకా) ఉపయోగించారు.

2025 సెప్టెంబర్ 17 రాత్రి, మరణించిన సురేష్ మద్యం సేవిస్తున్న సమయంలో, ఎ-1 మాత్రలను చూర్ణం చేసి అతని పానీయంలో కలిపింది. దీని ప్రభావంతో సురేష్ అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. తరువాత, ఎ-1 ఒక చీరను ఉపయోగించి కిటికీ గ్రిల్‌కు కట్టి, దానిని సురేష్ మెడకు చుట్టి గట్టిగా లాగి, ఉరేసి మరణానికి కారణమైంది. సురేష్ మరణాన్ని నిర్ధారించుకున్న తర్వాత, ఎ-1 తన అత్తమామలకు ఫోన్ చేసి, లైంగిక చర్య సమయంలో తన భర్త స్పృహ కోల్పోయాడని తప్పుదోవ పట్టించింది. కుటుంబ సభ్యులు అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మరణించినట్లు ప్రకటించారు.

**నిందితుల వివరాలు**

ఎ1 కత్తి మౌనిక (29), ఎ 2 అరిగే శ్రీజ (32), ఎ 3 పోతు శివ కృష్ణ (27), ఎ 4 దొమ్మాటి అజయ్ (28), ఎ 5 నల్ల సంధ్య అలియాస్ వేముల రాధ (39), ఎ 6 నల్ల దేవదాస్ (49)

**దర్యాప్తు మరియు అరెస్టు**

దర్యాప్తులో, శాస్త్రీయ, సందర్భోచిత ఆధారాల ద్వారా ఇది హత్య అని నిందితులు కుట్ర పన్నారని స్పష్టమైంది. మొత్తం ఆరుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించనున్నారు. నిందితుల మధ్య కమ్యూనికేషన్ కోసం ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, ట్రైకా మాత్రలు, బిపి మాత్రలు (టెల్మికిండ్- హెచ్ 80) స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ 2వ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి పర్యవేక్షణలో, దర్యాప్తు అధికారులు, సిబ్బంది ఈ కేసును ఛేదించడంలో చేసిన కృషిని పోలీస్ కమిషనర్ ప్రశంసించారు.

# జిల్లాలో లోప పోషణ స్థాయిని తగ్గించాలి

నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు ఈ పోషక మాసం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన పోషక మాసం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం రోజూ తినే ఆహారంలో చక్కెర, ఆయిల్ మరియు ఉప్పు స్థాయిలను తగ్గించి వాడుకోవాలని సూచించారు. అంగన్వాడిలలో నిర్వహించే సామాజిక వేడుకలను మరింత బలోపేతంగా నిర్వహించాలని సూచించారు. వీటి ద్వారా కమ్యూనిటీ లో అవగాహన తీసుకురాగలమని చెప్పారు. క్షేత్రస్థాయిలో గర్భిణీలకు, బాలింతకు అంగన్వాడి కేంద్రం కేంద్రాలలో సరైన పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని సూచించారు. జిల్లాలో లోప పోషణ స్థాయిని తగ్గించాలని ఈ కార్యక్రమంలో తెలిపారు. జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం రెగ్యులర్ గా అందించి గర్భిణీస్త్రీలు, బాలింతలలో ఎనీమియా తగ్గించి అనీమియా రహిత భారత్ గా మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ చేతుల మీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నపాసన నిర్వహించడం జరిగింది. అనంతరం ఆరోగ్యలక్ష్మిలో రెగ్యులర్ అటెండెన్స్ ఉన్న గర్భిణీకి, నార్మల్ డెలివరీ అయి పూర్తి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిల్డ్రన్ హోమ్ చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమం చివరలో అంగన్వాడి టీచర్ల చేత నిర్వహించబడిన పోషకాహార ప్రదర్శనను జిల్లా కలెక్టర్ వీక్షించారు మరియు ఈ పోషకాహారాలను జిల్లా కలెక్టర్ రుచి చూసారు. ఈ పోషకాహార ప్రదర్శనలో చిరుధాన్యాలతో చేసిన పోషకాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ప్రోగ్రాం ఆఫీసర్ యమిమ, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, సీడీపిఓ లు, అంగన్వాడీ సువర్వైజర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక



గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు. బస్ డిపో వద్ద 144ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే గతంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వాటి నిర్మాణం కోసం టెండర్ పక్రియ పూర్తి చేసి త్వరలోనే నిర్మాణాలను డిసెంబర్ 15 లోపు పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్ ఆర్ అండ్ బి డి ఈ శాంతయ్య, వరప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



**వరి ధాన్యాన్ని తరలించడానికి ఐకెపి సొసైటీ లలో టాక్టర్లకు అనుమతి ఇవ్వండి**

**గంట శ్రీనివాస్**

గంభీరావుపేట అక్టోబర్ 16 (జనం సాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని టాక్టర్ యూనియన్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్, మాట్లాడుతూ వరి ధాన్యాన్ని తరలించడానికి, టాక్టర్లకు అనుమతి ఇవ్వాలని గత 15 సంవత్సరాలుగా వరి ధాన్యాన్ని రైసుమిల్లకు టక్టర్ ద్వారానే తరలిస్తున్నామని, గంభరావుపేటలో దాదాపు 100 కుటుంబాలు టాక్టర్ల పైనే ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నామని ఐకెపి , సొసైటీలో ధాన్యాన్ని తరలించడానికి టాక్టర్లకు అనుమతి ఇవ్వాలని ఎమ్మార్వో మారుతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకు వినతి పత్రం అందజేశారు.

## బీజేవైఎం పట్టణ అధ్యక్షుడిగా ఉదయ్ గౌడ్

ఆర్మూర్,అక్టోబర్ 16 (జనంసాక్షి): భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా ఎం.ఉదయ్ గౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని గురువారం అందుకున్నారు. పార్టీ కోసం, ప్రజలకు సేవ చేయడానికి ఎల్లవేళలా ముందుండాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, పట్టణ అధ్యక్షులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనంసాక్షి)**

స్థానిక ఆర్కే డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా ఫుడ్ ఫెస్ట ప్రోగ్రాము నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 16, ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఫుడ్ ఫెస్ట్ ఏర్పాటు చేసారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి రావడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్యార్థులు తమ సృజనాత్మకతను మరియు నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, ప్రాంతీయ వంటకాల వైవిధ్యాన్ని చూపించారని తెలిపారు. అలాగే వారు విద్యార్థులతో మాట్లాడుతూ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని మరియు మన సంస్కృతిని ప్రతిబింబించేలా మంచి నడవడిని అలవరచుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఈ ఫుడ్ పేస్ట్ లో పాల్గొని వివిధ రకాల వంటకాలను చేసి ఈ కార్యక్రమంలోపాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు మరియు యువత ఉన్నత ఆశయాలతో8 పనిచేసి భావిభారత అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆహారము ఎప్పుడు వృథా చేయకూడదని, వీలైనంతవరకు పేదలకు ఆహారము అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి,, కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డియూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యావర్ధిని, టి యు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ అపర్ణ, తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్, డాక్టర్ జవేరియా, డాక్టర్ నాగరాజు, చైర్మన్ భాస్కర్ రావు, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్ మరియు వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను పూర్తి చేయడం పై అధికారులు దృష్టి సారించాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మరియు ఉత్పత్తి కేంద్రం కుట్టు సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, సంగీత కళాశాల, డే కేర్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మంథని పట్టణంలో చేపట్టిన అంతర్గత సి.సి రోడ్లు, డ్రైయిన్లు , స్ట్రీట్ లైట్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పాల కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ కుట్టు మిషన్, శిక్షణ కేంద్రం ద్వారా ప్రసక్తి మహిళా సంఘాల్లోని ఆసక్తి గల మహిళలకు కుట్టు మిషన్ లో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఏకరూప దుస్తులు ఆర్డర్ ను ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. టైలరింగ్ లో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే చాలా సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మంథని పట్టణ ప్రవేశ మార్గాల వద్ద ఆర్చ్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. వయోవృద్ధులకు అనుకూలంగా ఉండే విధంగా డే కేర్ సెంటర్ ఏర్పాటు పనులను వారం రోజులలో పూర్తి చేయాలని, అక్కడ ఆధునిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్.హెచ్. 163జి మంచిర్యాల వరంగల్ నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి సంబంధించి మన జిల్లాలో భూ బదలాయింపు చివరి దశకు చేరుకుందని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనులకు అక్కడక్కడ మిస్సింగ్ పరిహారం కోసం భూ సేకరణ బాధితులు పనులు అడ్డగిస్తున్నారని తెలుసుకున్నా కలెక్టర్ పెండింగ్ మిస్సింగ్ స్ట్రక్చర్ పరిహారం సమస్యను అక్టోబర్ 24 లోపు పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 30 లోపు మంథని, ముత్తారం, రామగిరి, మండలాల పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన గ్రావెల్ పని పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.డి. ఓ .సురేష్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్,పి.డి. ఎన్.హెచ్ కీర్తి భరద్వాజ, మెగా ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 18న బిసి రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

## బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,యస్, సిద్దిరాములు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనంసాక్షి)**

42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ చేర్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 18 న బిసి రాష్ట్ర బంద్ కు మద్దతుగా బహుజన లెఫ్ట్ పార్టీ బహుజన కమ్యూనిస్టు బిఎల్ పి పాల్గొంటుదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు తెలిపారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఎల్ టీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్దిరాములు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్ అమలు చేయడానికి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాల ప్రజలు బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు 18 బిసి రాష్ట్ర బంద్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దండి వెంకట్ పిలుపునిచ్చారు. 42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని9 వ షెడ్యూల్ చేర్చే భాధ్యత కేంద్రంలోని బిజెపి



ప్రభుత్వానిదేనని దండి వెంకట్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్లను ప్రకటించినప్పుడు అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లు ఇప్పుడు 9వ జీవో పై హైకోర్టు స్టే ఇవ్వడంతో మాట మార్చి మొత్తం నెపం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నించడం భావ్యం కాదన్నారు. 18 బిసి రాష్ట్ర బంద్ కు ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు,బ్యాంకులు ఆర్ టీసి,సంస్థలు బంద్ కు మద్దతు ఇచ్చి బంద్ లో పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర సహాయకార్యదర్శి వడ్ల సాయి,జిల్లా నాయకురాలు కృష్ణ,కే, గంగ మణి, కుచనిశ్రీ నివాస్,చౌకి ప్రసాద్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్వో..

**ముత్తారం అక్టోబర్ 16(జనంసాక్షి)**

ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం పెద్దపెల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన హెపటైటీస్ బి వ్యాక్సినేషనల్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైపటైటిస్ వైరస్ నుండి ఇబ్బంది కలగకుండా ఉండడానికి హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇవ్వడం వేయడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రాథమిక ఆరోగ్య విధులు నిర్వహించే వారి పైన మొదట ప్రయోగం చేయడం జరుగుతుందని తర్వాత గ్రామాల్లోని ప్రజలకు సబ్ సెంటర్ ద్వారా వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిపలు సమస్యలపై సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో టీవీ కమ్యూనికేబుల్ డిసీజెస్ ఏఎంసీ రిజిస్ట్రేషన్ ప్రభుత్వాసుపత్రిలో నార్మల్ డెలివరులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు.. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని ఎవరైనా పేషెంట్స్ లతో అసభ్యకరంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. అంతేకాకుండా ఆస్పత్రిలో ఓపి సంఖ్యలు పెంచుతూ రోగులకు ఆస్పత్రిలోనే చికిత్సపొందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీవీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్,జిల్లా ఇమినేషన్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) :**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో గురువారం పెద్దపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగం వారు జూనియర్ కళాశాల పిల్లలకు. సైబర్ సెక్యూరిటీ మాదకద్రవ్యాల వినియోగం పై జరిగే అనర్ధాల మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనంతరెడ్డి హెడ్ కానిస్టేబుల్ మరియు సైబర్ సెక్యూరిటీ మరియు మహిళల సేఫ్టీ విభాగానికి చెందిన కానిస్టేబుల్ చైతన్య పాల్గొన్నారు. వీరు విద్యార్థిని, విద్యార్థులకు ఆన్లైన్లో జరుగుతున్న మోసాల గురించి వివరించారు, ఓటీపీ సెండింగ్, మరియు హనీ ట్రాప్ మరియు ఏపీకే ఫైల్స్ మరియు లోన్ యాప్స్ వంటి వాటిపైన అవగాహన కల్పించారు. వాటి బారిన పడితే చట్టరీత్యా జరిగే చర్యలను వివరించారు. చైతన్య మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీలో ఆన్లైన్ మోసాలు విపరీతంగా జరుగుతున్నాయని, అలాగే మహిళలు ముఖ్యంగా విద్యార్థినీలు సెల్ ఫోన్ లో అవసరంలేని వాటిపైన క్లిక్ చేసి మోసపోవద్దని పేర్కొన్నారు. ఏదైనా డిజిటల్ అరెస్ట్ లాంటి ఫోన్లు వస్తే జాగ్రత్తగా ఉంటూ. దగ్గరగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పేర్కొనడం లేదా 1930 అనే ఫోన్ నెంబర్ కు కంప్లైంట్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అరుణ్ కుమార్ ,సిబ్బంది మరియు గాయత్రీ కళాశాలల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస,ప్రిన్సిపాల్ కుమార్,అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**పెద్దపల్లి,అక్టోబర్ 16 (జనంసాక్షి) :**

బొంకూరి సంతోష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం, నిఖిత్ ఆద్వర్యంలో గురువారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ తన కొడుకు ప్రథమ వర్ధంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం ద్వారా చేసిన సేవతో తన కుమారుడి ఆత్మకి శాంతి కలగాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## గాయత్రీ విద్యానికేతన్ లో ఘనంగా అంబిషన్ డే వేడుకలు

**పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) :**



డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని బుధవారం "అంబిషన్ డే" కార్యక్రమం స్థానిక గాయత్రి విద్యానికేతన్ అమర్ నగర్ లో నిర్వహించడం జరిగింది. గాయత్రి విద్యా నికేతన్ పాఠశాలలో భారత దేశ గర్వకారణమైన శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం "అంబిషన్ డే" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలాం ఎప్పుడూ చెప్పినట్లు ‚ "కలలు కనండి%ా% వాటిని సాధించేందుకు ఆచరణలో కృషి చేయండి" ‚ అనే సందేశం పిల్లల జీవితాల్లో నిలిచేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కలలు ఏమిటి, తాము ఎలా ఎదగాలనుకుంటున్నారు, ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రస్తుతం ఏ విధంగా శ్రమిస్తున్నారు అనే విషయాలను తమ మాటల్లో నమ్మకంతో వ్యక్తపరచి అందరినీ ప్రేరేపించారు. కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ మన మాజీ రాష్ట్రపతి అయిన అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు వారు మన దేశ రక్షణ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, మన దేశం సాంకేతికంగా స్వతహాగా ఎదిగేటట్టుగా కూడా ఎన్నో గణనీయమైన మార్పులు చేపట్టారని, ఈరోజు ప్రపంచంలోనే మన దేశం గర్వించదగ్గ స్థానంలో నిలబడేందుకు అబ్దుల్ కలాం గారి కృషి ఎంతో ఉందని కొనియాడారు. కరస్పాండెంట్ రజని అబ్దుల్ కలాం జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని చిన్నప్పటినుండే పిల్లల్లో వారి యొక్క ధ్యేయం పట్ల మనం ఒక ఆలోచన చిగురింపజేసి అది సాధించేందుకు వారు కృషి చేసే విధంగా మన తోడ్పాటున అందించాలని, అబ్దుల్ కలాం గారి జీవితాన్ని ఆశయంగా తీసుకోవాలన్నారు. ఎదగాలనే సంకల్పం మనసులో ఉంటే ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనం మన ఆశయాన్ని సాధించగలమని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లలు డాక్టర్, లాయర్, ఇంజనీర్, న్యాయాధికారి, రైతు ,శాస్త్రవేత్త, పోలీస్ అధికారి మరియు ఆర్మీ అధికారిగా పిల్లలు వారి యొక్క ఆశయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీసీ సంఘం బలోపేతానికి పటిష్ట చర్యలు

**పెద్దపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి) :**

బీసీ సంఘం బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టామని అన్నారు. బిసిల సత్తా చాటేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని ప్రతిన బూనారు. సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి కొమురయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులుగా గోవిందుల ఎల్ల స్వామి, ఎలిగేడు మండల అధ్యక్షు లుగా బింగి రాజు, మండల యూత్ అధ్యక్షునిగా మొలుగూరి పరశురామ్ గౌడ్, జూలపల్లి మండల జనరల్ సెక్రటరీగా అమిటిషెట్టి శ్రీనివాస్, కనగర్తి గ్రామ అధ్యక్షులు పారిపెల్లి తిరుపతి, నాగులపల్లి గ్రామ అధ్యక్షులు కందుకూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు అమీరిశెట్టి రాజారెడ్డి లని నియమించారు. బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, బీసీల హక్కులకై పోరాడుతామని నూతనంగా నియామకమైన వారు తెలిపారు.

